క్లుప్తంగా

పర్ణశాలలో వైభవంగా మాస కల్యాణం



మాస కల్యాణాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

చర్ల: పర్ణశాలలోని సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో మంగళవారం పునర్వసు నక్షత్రం సందర్భంగా స్వామి వారికి మాస కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ముందుగా స్వామి వారికి విశేష తిరుమంజనం నిర్వహించి వైదిక కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం మాస కల్యాణాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యాక్రమంలో ఆలయ ఇన్‌చార్జ్ అనీల్‌కుమార్, శేషం కిరణ్‌కుమారాచార్యులు, అర్చక స్వాములు బార్గవాచార్యులు, వెంకటాచార్యులు, నరసింహాచార్యులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన

బూర్గంపాడు: ఓటరు నమోదుపై అందరికి అవగాహన కల్పించాలని ఐకేపీ మహిళలకు ఎంపీడీఓ జమలారెడ్డి సూచించారు.మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐకేపీ మహిళలకు రంగోలి పోటీలు నిర్వహించి బహుమతులను అందించారు. ఎంపీడీఓ మాట్లాడుతు ఓటరు నమోదుపై ప్రజలందరికీ స్పెషల్ సమ్మరీ కార్యక్రమాలను వివరించాలన్నారు. గ్రామాల బూత్ లెవల్ అధికారులు చేస్తున్న ఓటర్ల నమోదు, ఓటర్ల సవరణకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సునీల్, ఏపీఎం నాగార్జున, ఏపీఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శిగా సీతారాం



చర్ల: పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా దుమ్ముగూడెం మండలంలోని బండారుగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జీటీ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ఏవీ సీతారం ఎంపికయ్యారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అసోసియోట్ అధ్యక్షుడు కారంపూడి దశమ్‌బాబు మంగళవారం ఒక విడుదల చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉద్యమాలు సాగిస్తానని ఈ సందర్భంగా సీతారాం తెలిపారు. ఏవీ సీతారం రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక కావడంపై మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.వంశీమోహన్, డి.శ్రీనివాసరావు మండల కార్యవర్గ సభ్యులు బి.మల్లిఖార్జునరావు, ఆర్.నాగరాజు, రాష్ట్ర నాయకులు ధనికొండ శ్రీనివాసరావు, తన్నీరు శ్రీనివాసరావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

రహదారికి మరమ్మతులు



ప్రొక్లెయినర్ సాయంతో రోడ్డును చదును చేస్తున్న దృశ్యం

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్ నుంచి ఆర్టీసీ బస్టాండ్‌కు వచ్చే రోడ్డు ఎన్నో నెలల నుంచి ఎత్తు పల్లాల కారణంగా నిత్యం వాహనదారులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉండేది. ఎట్టకేలకు సంబంధిత జాతీయ రహదారి నిర్వహణ అధికారులు స్పందించి మంగళవారం సదరు రోడ్డుకు మరమ్మతులు చేసేందుకు ముందుకొచ్చారు. ముందుగా రోడ్డును ప్రొక్లెయినర్ సహాయంతో చదును చేస్తున్నారు. తదుపరి రోడ్డును పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయనున్నట్లుగా సంబంధిత అధికారులు తెలిపారు.

పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేయాలి

మణుగూరురూరల్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్ తెలిపారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మంగళవారం సమితిసింగారం గ్రామపంచాయతీ విద్యానగర్‌కాలనీలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పీరినాకి నవీన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన దగ్గర నుంచి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లి వాటిని వారు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. సమావేశంలో ఊకే కృష్ణవేణి, గాండ్ల సురేష్, సుబ్బారెడ్డి, రాంమూర్తి, ముసలి శ్రీను, గణేష్‌రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల కష్టాలు తీరేదెన్నడు?

- నాలుగు నెలలుగా అందని జీతాలు
- ఆరోగ్య భద్రత కరువు
- జీపీ కార్మికుల దుస్థితి ఇదీ..



పంచాయతీలో చెత్త ఎత్తుతున్న కార్మికులు

పినపాక: పంచాయతీలో విధులు నిర్వహించే కార్మికుల కష్టాలు తీరడం లేదు. పంచాయతీలో ఉదయం నుంచి లేచింది మొదలు సాయంత్రం వరకు నిత్యం గ్రామాల్లో చెత్త దగ్గర నుంచి, బ్లీచింగ్ చల్లడం, దోమల మందు పిచికారీ, డ్రెయినేజీ శుభ్రం చేయటం వరకు ఎన్నో పనులు కార్మికుల చేపడుతున్నారు. ఇటువంటి కార్మికులకు నాలుగు నెలలుగా జీతాలు అందక నానా అవస్థలు పడుతున్నారు.

ఆరోగ్య భద్రత కరువు..

పంచాయతీలో విధులు నిర్వహించే కార్మికులు అనారోగ్య పాలవుతున్నారు. నిత్యం పంచాయతీలో చెత్త సేకరించటం, డ్రెయినేజీ శుభ్రం చేయటం వంటి పనులు చేపడుతున్న సమయంలో సరైన పరికరాలు లేక అనారోగ్య పాలవుతున్నారు. పంచాయతీలో నిధులు లేక కార్మికులకు ఆరోగ్య కిట్లు అందించడం లేదు. సరైన కిట్లు లేక డ్రెయినేజీ శుభ్రం చేస్తున్న సమయంలో దురదలు, దగ్గు, దుర్వాసన వంటి వాటిన బారిన పడుతున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి..

ప్రభుత్వం కార్మికులకు బేసిక్ ప్రకారం జీతాలు అందించాలని, ఆరోగ్య బీమా కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. సరైన కిట్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని విన్నవిస్తున్నారు.

ప్రతీ నెల జీతాలు చెల్లించాలి

ప్రతి నెలా ఒకటో తారీకున తప్పనిసరిగా జీతాలు చెల్లించాలి. చాలీచాలని జీతాలతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. ఆ జీతం కూడా సమయానికి అందక అప్పులు పాలవుతున్నాం. ప్రతి నెలా జీతాలు చెల్లించే విధ్యంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నాం.

– సమ్మయ్య, గ్రామపంచాయతీ కార్మికుడు

సరైన పనిముట్లు అందించాలి

పంచాయతీలో విధులు నిర్వహిస్తున్నప్పుడు తమకు సరైన పనిముట్లు అందించాలి. చెత్త సేకరించేటప్పుడు, డ్రెయినేజీ శుభ్రం చేసేటప్పుడు గ్లౌజులు, మాస్కులు, కాళ్లకు షూలు అందించాలి. అనారోగ్యం బారిన పడినప్పుడు ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందించాలి.

– నాగేశ్వరరావు, పంచాయతీ కార్మికుడు

త్వరలోనే జీతాలు చెల్లిస్తాం..

పై అధికారులకు నివేదికలు పంపించాం. త్వరలోనే నిధులు మంజూరు చేస్తామన్నారు. పంచాయతీల్లోని ఇంటి పన్నులు వసూలు చేస్తున్నాం. తద్వారైన కార్మికులకు కొంత మేర వేతనాలు చెల్లిస్తాం. నిధులు రాగానే వెంటనే ముందుగా కార్మికులకు జీతాలకు ఖర్చు చేస్తాం.

– వెంకటేశ్వరరావు, ఎంపీఓ, పినపాక

పనికి తగిన వేతనం అందించాలి



అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరుటౌన్: సింగరేణిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 30వేల కాంట్రాక్ట్ కార్మికులు కనీస వేతనం లేకుండా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అసెంబ్లీలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రస్తావించారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా జీరో అవర్‌లో ఆయన మాట్లాడుతూ.. మణుగూరు ఏరియాలోనే 2 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని వీరు పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్నారన్నారు. 10 సంవత్సరాల క్రితం కోల్ ఇండియాలో అగ్రిమెంట్ అయినప్పటికీ మిగతా రాష్ట్రాల్లో అమలవుతున్నా తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం అమలు జరగడం లేదన్నారు. కనీస వేతనం అమలు చేసి ద్వారా వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్ట్ కార్మికుల హక్కులు కాపాడాలని విన్నవించారు.

మొక్కల పెంపకానికి ఏర్పాట్లు



కావడిగుండ్ల పంచాయతీలో నర్సరీని సిద్ధం చేస్తున్న సిబ్బంది

అశ్వారావుపేటరూరల్: రాష్ట్ర ప్రభుత్వం, ఉపాధి హామీ పథకం ద్వారా అమలు చేయనున్న హరిత వనమహోత్సం కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. మండలంలోని కావడిగుండ్ల, ఊట్లపల్లి, మద్దికొండతోపాటు పలు గ్రామ పంచాయతీల్లో నర్సరీలను సిద్ధం చేయగా, బ్యాగుల్లో మట్టి నింపి విత్తనాలు నాటే కార్యక్రమాలు చేపట్టారు. ఒక్కొక్క పంచాయతీకి 15వేల మొక్కల్ని సిద్ధం చేసేలా లక్ష్యంగా పెట్టుకోగా, వీటిలో అత్యధికంగా మెడిసిన్ ప్లాంట్ మొక్కలను పెంచే విధంగా చర్యలు చేపట్టారు. వీటితోపాటు స్థానికంగా లభించే వివిధ రకాల పూల మొక్కలను కూడా పెంచనున్నట్లు ఈజీఎస్ ఏపీఓ రామచంద్రరావు తెలిపారు.

అర్హులైన పేదలకు ఇళ్లు ఇవ్వాలి

భద్రాచలంటౌన్: భద్రాచలం డివిజన్‌లోని అర్హులైన ప్రతి ఒక్క పేద కుటుంబానికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీఓ దామోదరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిష్పక్షిపాతంగా నిర్వహించాలని, నిజమైన ప్రజలకు న్యాయం జరిగితేనే ప్రజా పాలనగా అందరూ భావిస్తారని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ ఇళ్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పూర్ణచంద్రరావు, జయప్రేమ్, కృష్ణ, ఏడుకొండలు, నరసింహులు, రామకృష్ణ, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సంతకాల సేకరణ



కార్మికుల సంతకాలు సేకరిస్తున్న దృశ్యం

మణుగూరురూరల్: సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ బ్రాంచ్ కార్యదర్శి వి.వెంకటరత్నం మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన స్ట్రక్చరల్ సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం కార్మికుల ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సొంతింటి పథకం, పెర్క్స్‌పై ఇన్‌కమ్‌టాక్స్ రద్దు, పేర్ల మార్పిడి, హాస్పిటల్, విద్యరంగ సమస్యల పరిష్కారం తదితర వాటిపై పురోగతి లేకుండా చర్చలు వాయిదా పడ్డాయని అన్నారు. వచ్చే జనవరిలో సీఅండ్ఎండీ దగ్గర జరిగే చర్చల్లో ప్రధాన డిమాండ్లను లేవనెత్తి వాటి పరిష్కారానికి గుర్తింపు సంఘం కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నాయకులు విల్సన్, సుమన్, బుచ్చిరెడ్డి, సాయికృష్ణ, కె.శ్రీను, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ముమ్మరంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే



భద్రాచలంటౌన్: సర్వే నిర్వహిస్తున్న అధికారులు, కమిటీ సభ్యులు

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని ఇందిరమ్మ ఇళ్ల అర్హులను గుర్తించేందుకు మంగళవారం అధికారులు ముమ్మరంగా సర్వే నిర్వహిస్తున్నారు. పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల కొరకు 8,470 మంది దరఖాస్తు చేసుకోగా అర్హులను గుర్తించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. అధికారుల పర్యవేక్షణలో సిబ్బంది 19 లాగిన్ ఐడీల ద్వారా సర్వే నిర్వహిస్తున్నారు. ఎస్‌హెచ్‌జీ సభ్యులు కొర్స జ్యోతి, శ్రీదేవి, బీసీ సభ్యుడు రామాకాంత్, ఎస్సీ, ఎస్టీ సభ్యుడు చింతిరాల రవి కుమార్, కమల, పంచాయతీ ఈఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చర్ల: దుమ్ముగూడెం మండలంలోని పెదనల్లబల్లి గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను మంగళవారం ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు కనుబుద్ది దేవా స్థానిక పంచాయతీ కార్యదర్శి మల్లికార్జునరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవా మాట్లాడుతూ.. తెలంగాణా రాష్ట్రంలో ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో భాగంగా ఇళ్లులేని ప్రతీ పేద వాడికి ఇంటిని ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. సర్వే పూర్తవ్వగానే విడతల వారీగా ప్రతీ పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరుచేయడం జరుగుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు పాయం అరుణ, మట్టా లక్ష్మి, పాయం వెంకటేశ్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పెన్షనర్స్ డే

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం పెన్షనర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. విశ్రాంత ఉద్యోగులు పెన్షన్ కోసం సాగిన పోరాటాలను వివరించారు. అనంతరం సీనియర్ రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాజబాబు, గంజి బాబు, కెఎస్ఎల్‌వీ ప్రసాద్, కృష్ణమూర్తి, సత్యనారాయణ, సుబ్బయ్య చౌదరి, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కేంద్రం పరిశీలన

చంద్రుగొండ: మండలకేంద్రం చంద్రుగొండలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ సంధ్యరాణి మంగళవారం పరిశీలించారు. రైతుల అవసరాల నిమిత్తం కలక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశాల మేరకు చంద్రుగొండలో గుంపెన సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు భోజ్యానాయక్, కీసరి కిరణ్‌రెడ్డి, సారేపల్లి శేఖర్, ఫజల్‌బక్ష్, రైతులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల జాబితా ప్రదర్శన

అన్నపురెడ్డిపల్లి(చంద్రుగొండ): త్వరలో నిర్వహించనున్న పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల జాబితాను ఎంపీడీఓ మహాలక్ష్మి మంగళవారం విడుదల చేశారు. మొత్తం 16, 873 మంది ఓటర్లకుగాను 98 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఆయా పంచాయితీ కార్యాలయాల ఎదుట ఓటర్ల జాబితా ప్రతులు అందుబాటులో ఉంచామన్నారు.

సెమీక్రిస్మస్ వేడుకలు



సెమీక్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న పాస్టర్లు

అశ్వారావుపేటరూరల్: మండలంలోని వినాయకపురం గ్రామం అశ్వారావుపేట మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మంగళవారం సెమిక్రిస్మస్ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా పాస్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం కేక్ కట్ చేసి విశ్వాసులకు పంపిణీ చేశారు. అలాగే కొవ్వొత్తుల వెలుగులో ప్రార్థనలు చేసి, సందేశాలు ఇచ్చారు. అదే విధంగా ప్రత్యేక గీతాలు ఆలపించారు. పాస్టర్లు డెన్ని ఇశ్రాయేలు, పి.ప్రభుదాస్, ఎస్.దేవదాస్, యం.భాస్కర్‌రావు, ఎస్.కరుణాకర్, విశ్వాసులు పాల్గొన్నారు.

కార్యకర్తలు కష్టపడాలి

మణుగూరురూరల్: గ్రామస్థాయిలో బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు శక్తివంచన లేకుండా పని చేయాలని ఆ పార్టీ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని దమ్మక్కపేట గ్రామపంచాయతీలో బీఆర్‌ఎస్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్‌కు ప్రజల్లో ఆదరణ తగ్గలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. బీఆర్‌ఎస్ పట్టణ కన్వీనర్ కుంటా లక్ష్మణ్, నాయకులు వట్టం రాంబాబు, ఎడ్ల శ్రీనివాస్, ఆవుల నర్సింహరావు, అక్కి నర్సింహరావు, ఉప్పాక సత్యనారాయణ, మడి స్వరూప, లక్ష్మయ్య, బత్తుల విజయ్, పడిగెల సత్యం పాల్గొన్నారు.

అన్నదాతల్లో తుపాన్ భయం



ధాన్యం రాశులపై పరదాలు కప్పిన రైతులు

అశ్వారావుపేటరూరల్: అల్పపీడనంతో వాతావరణం చల్లబడింది. దీంతో వర్షం కురుస్తుందని అన్నదాతల్లో భయందోళన నెలకొంది. ఈ మేరకు మంగళవారం ఉదయం నుంచి ఆకాశంలో మబ్బులు కమ్ముకోవడం, చలిగాలుల నేపథ్యంలో వరి, వేరుశెనగ, పత్తి రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. అశ్వారావుపేట మండలం వ్యాప్తంగా గడిచిన కొద్ది రోజులుగా వరి, వేరుశెనగ పంట కోతలు ముమ్మరంగా సాగుతుండగా, మరో వైపు చేతికందిన ధాన్యం రాశులను విక్రయించేందుకు రైతులు కొనుగోలు కేంద్రాలకు తరలించి ఆరబోశారు. పత్తి పంటలో కుడా దూది తీతలు ముమ్మరంగా సాగుతుండగా, ఈ తరుణంలోనే తుపాన్ హెచ్చరికలతో రైతులను పరుగులు పెట్టిస్తున్నాయి. ఒక్కసారిగా వాతావరణం మార్పు, కారు మబ్బులు కమ్ముకోవడంతో కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం రాశులపై పరదాలు కప్పారు. అదే విధంగా వేరుశెనగ, పత్తిను బస్తాల్లో నింపుకొని ఇళ్లకు, గోదాంలకు తరలిస్తున్నారు.

అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకోం..

చర్ల: గిరిజన మహిళల ఆర్థికాభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే ఎట్టి పరిస్థితిల్లోనూ ఊరుకోబోమని కొయ్యూరుకు చెందిన సిర్రాజుల గిరిజన సొసైటీ సభ్యులు హెచ్చరించారు. మంగళవారం మండలంలోని కొయ్యూరులో ర్పాటు చేసిన సమావేశంలో సొసైటీ అధ్యక్షురాలు తెల్లం కౌశల్య అధ్యక్షతన సమావేశమైన సొసైటీ మహిళలు మాట్లాడారు. చీమలపాడు రెవెన్యూ ప్రాంతంలోని గోదావరిలో ఇసుక తవ్వకాలు చేసేందుకు అన్ని రకాలుగా సాకర్యాలు ఉన్నాయని, ఈ నేపథ్యంలోనే తమ సొసైటీ దరఖాస్తు చేసుకుందని తెలిపారు. నిబంధలన ప్రకారం కొనసాగుతున్న తమ సొసైటీకి ఇసుక క్వారీని మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. చీమలపాడు రెవెన్యూ ప్రాంతంలో ఇసుక లేదని, తమ సొసైటీలో సభ్యులు లేరని కొందరు చేస్తున్న ప్రచారాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో సొసైటీ ఉపాధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి ఇర్పా అరుణ, కుమారి సభ్యులు భద్రయ్య, గోపి, సాంబశివరావు, రామారావు, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

కందకాల పూడ్చివేత



మనుబోతులగూడెంలో ట్రెంచ్‌లను పూడుస్తున్న గిరిజనులు, సీపీఎం నాయకులు

అశ్వాపురం: మండల పరిధిలోని మారుమూల గిరిజన గ్రామమైన మనుబోతులగూడెంలో పోడు భూముల్లో ఫారెస్ట్ అధికారులు తవ్విన కందకాలను మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో గిరిజనులు పూడ్చివేశారు. ఇటీవల సీపీఎం ఆధ్వర్యంలో పోడు భూముల సమస్యపై తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మీడియం బాబురావు ఫారెస్ట్ అధికారులకు వారం రోజులు సమయం ఇస్తున్నామని, అధికారులు ట్రెంచ్‌లు పూడ్చకపోతే గిరిజనులే పూడ్చి వేస్తారని తేల్చిచెప్పారు. అధికారులు స్పందించకపోవడంతో మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో గిరిజనులు ట్రెంచ్ పూడ్చివేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గద్దల శ్రీనివాసరావు, మడివి రమేష్, మండెపూడి సాంబశివరావు, మోకాళ్ల రమేష్, పవన్, లక్ష్మయ్య, సీతమ్మ, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దత్తత గ్రామంలో చెత్త



చెన్నాపురం గ్రామంలో పేరుకుపోయిన చెత్తాచెదారం కుప్పలు

అశ్వారావుపేటరూరల్: అశ్వారావుపేట మండలం కన్నాయిగూడెం గ్రామ పంచాయతీలోని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దత్తత గ్రామం చెన్నాపురంలో చెత్త పేరుకుపోతోంది. చెత్త, వ్యర్థాల సేకరణకు గత ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్లను అందించిన సంగతి తెలిసిందే. తడి, పొడి చెత్త సేకరణకు ఇంటింటికి వెళ్లి ట్రాక్టర్లతో సేకరించే వారు. కానీ ఈ లక్ష్యం కొంతకాలంగా నీరుగారుతోంది. దీనికి నిదర్శనమే చెన్నాపురంలో నెలకొన్న పరిస్థితి. ఇది మారుమూల గ్రామమే కాదు.. ఎమ్మెల్యే దత్తత గ్రామం కూడా. ఎమ్మెల్యే దత్తత గ్రామంలోనే చెత్తాచెదారం పేరుకుపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. ఈ గ్రామంలో చెత్తచెదారాన్ని సేకరణ చేయకపోవడంతో గ్రామస్తులు ప్రధాన రహదారి పక్కనే కుప్పలుగా పారబోస్తున్నారు.

పంచాయతీ వర్కర్ కుటుంబాన్ని ఆదుకోవాలి

కరకగూడెం: మండలంలోని కరకగూడెం మేజర్ గ్రామ పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్గా సేవలందించిన ఇల్లందుల పిచ్చయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి ప్రభుత్వం తగిన విధంగా ఆదుకోవాలని సీఐటీయూ మండల నాయకులు కొమరం కాంతారావు కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కుమార్కు వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులు ప్రజల ఆరోగ్యం కోసం నిత్యం పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తూ విలువైన సేవలందిస్తున్నారని, వారి సేవలను ప్రభుత్వం గుర్తించి పది లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ అందించేలా చొరవ చూపాలని కోరారు. అంతేకాకుండా మృతిని కుటుంబంలో ఒకరికి మల్టీ పర్పస్ వర్కర్గా ఉద్యోగం కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు సంజీవరావు, ఉప్పల్ సాంబశివరావు, గుమ్మడవెల్లి కృష్ణ, కంగాల సురేష్, శంకర్, వీరస్వామి, సూర్యనారాయణ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే నివాళి

దమ్మపేట: అకస్మాత్తుగా వచ్చిన గుండెపోటుతో మరణించిన వ్యక్తి, భౌతిక కాయానికి బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం నివాళులర్పించారు.

మండల కేంద్రం దమ్మపేట గ్రామానికి చెందిన చిలకా నరసింహారావు, సోమవారం రాత్రి గుండెపోటు రాగా ఆస్పత్రికి తరలించేలోపే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా, మృతుడి భౌతిక కాయానికి పూలతో నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాకనాటి శ్రీను, యార్లగడ్డ శ్రీను, జిన్నా తదితరులు పాల్గొన్నారు.

రైతులపై కేసులు ఎత్తివేయాలి

లగచర్ల ఘటనలో రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం నిరసన వ వ్యక్తం చేశారు. ర్యాలీలు చేపట్టి నినాదాలు చేశారు. ఆయా ప్రాంతాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రైతులను జైలులో పెట్టించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని విమర్శించారు. వారిపై కేసులను ఎత్తివేసి రైతులందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



మణుగూరురూరల్: ర్యాలీ నిర్వహిస్తున్న రేగా కాంతారావు, బీఆర్‌ఎస్ నాయకులు



అశ్వారావుపేటరూరల్: అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా



చర్ల: ఆందోళన నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు